దివ్యజ్ఞాన, ఆధ్యాత్మిక చైతన్యానికి కృషి చేసిన

మహనీయుడు అరవిందులు

మాట్లాడుతున్న ప్రసాద్ రావు

కమాన్‌చౌరస్తా, జూన్ 15 : దివ్యజ్ఞాన, ఆధ్యాత్మిక, సృజనాత్మక నైపుణ్యాలతో నూతన జాతీయ విద్యా విధానాన్ని రూపొందించారని, 120 సంవత్సరాల క్రితం మహర్షి, స్వాతంత్ర్య సమర యోధుడు అరవిందులు ఇదే విధానాన్ని నాడు సూచించారని కరీంనగర్ పారమిత విద్యాసంస్థల అధినేత, ప్రముఖ విద్యావేత్త ఇనుగంటి ప్రసాదరావు పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ ఫిల్మ్ భవన్‌లో శ్రీ అరబిందో సొసైటీల తెలంగాణ ప్రాంతీయ సాధనా రెండు రోజుల శిబిరం ప్రారంభం కాగా, ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. శ్రీమాతా, శ్రీ మహర్షి అరవిందుల స్ఫూర్తితో 29 సంవత్సరాల క్రితం తాను కరీంనగర్‌లో పారమిత విద్యా సంస్థలను ప్రారంభించానని, సృజనాత్మకతతో కూడిన ఆధ్యాత్మిక, సామాజిక విద్యను అందించాలన్న ప్రధాన ధ్యేయంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్‌లో శ్రీ అరవింద సొసైటీ కార్యకలాపాల విస్తరణకు తమ వంతుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. శ్రీ మాత, అరవిందుల అపారమైన కృపను పొందడానికి, శ్రీ అరబిందో దర్శనం, పూర్ణ యోగం, ధ్యాన మార్గం తదితర విషయాల అవగాహనకు ఈ శిబిరం ఉపయోగపడుతుందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల అరవిందో సొసైటీల రథసారథి ములుగు శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్‌లో యాభై ఏళ్ల నుంచి శ్రీ అరవిందో సొసైటీ పని చేస్తున్నదని సంస్థ కార్యదర్శి ఉప్పుల రామేశం పేర్కొన్నారు. కార్యక్రమంలో వరిగొండ కాంతారావు, కోల అన్నారెడ్డి, ఉప్పుల రామేశం, సబ్బని లక్ష్మీనారాయణ, కైరిక దేవారావు, కాసం నీలిమ, కోల పవిత్ర, బొజ్జ రాజు, ఉమామహేశ్వరి, కోల లావణ్య, ఉచ్చిడి మోహనరెడ్డి, డాక్టర్ సంకేపల్లి నాగేంద్ర శర్మ, భుస్సా శ్రీనివాస్, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, జూన్ 15: నగరంలోని పలు సబ్ స్టేషన్లలో మెయింటనెన్స్ పనులు చేపడుతున్నందున ఆదివారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కరీంనగర్ టౌన్-1, 2 ఏడీఈలు నరేందర్, సుధీర్ కుమార్ వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు భగత్ నగర్, ముకరంపుర, విఘ్నేశ్వర కాలనీ, వెంకటేశ్వర కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, ఎర్ర గుట్టపల్లి, కట్టరాంపూర్ ఏరియా, అంబేద్కర్ స్టేడియం, కలెక్టర్ కాంప్లెక్స్ ఏరియా, బస్టాండ్ ఏరియా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, ఎల్ఐసీ ఆఫీస్, తిరుమల్ నగర్, గణేశ్ నగర్, హనుమాన్ నగర్, ధోబీ వాడ, కమాన్ ఏరియా ఉదయం 9నుంచి 11గంటల వరకు క్రిష్టియన్ కాలనీ, సివిల్ హాస్పిటల్, జ్యోతినగర్, వేంకటేశ్వర గుడి, వావిలాల పల్లె, కోర్టు రోడ్డు, బ్యాంక్ కాలనీ, వరలక్ష్మీ నగర్, మెహర్ నగర్, జగిత్యాల రోడ్డు, సీతారాంపూర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఆలయ హుండీ అపహరణ

తిమ్మాపూర్ రూరల్, జూన్ 15: నర్సింగాపూర్ గ్రామంలోని ఆదిపెరుమాండ్ల హనుమాన్ ఆలయ హుండీని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఆలయ చైర్మన్ మధు శుక్రవారం ఉదయం ఆలయానికి దర్శనానికి వెళ్లగా ఆలయంలో హుండీ కనిపించలేదు. దీంతో ఆయన శనివారం ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు.

ఎంఈడీ పరీక్ష వాయిదా

కమాన్‌చౌరస్తా, జూన్ 15 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో 18వ తేదీన నిర్వహించాల్సిన ఎంఈడీ మొదటి సెమిస్టర్ పరీక్ష వాయిదా వేసినట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్ష తిరిగి 19వ తేదీన అదే సెంటర్‌లో ఉంటుందని తెలిపారు.

సోషియాలజీలో రమేశ్‌కు డాక్టరేట్

మడిపల్లి రమేశ్

కమాన్‌చౌరస్తా, జూన్ 15 : శాతవాహన యూనివర్సిటీ సోషియాలజీ విభాగంలో పార్ట్ టైం అధ్యాపకుడిగా పని చేస్తున్న మడిపల్లి రమేశ్ కాకతీయ యూనివర్సిటీ సోషియాలజీ విభాగం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. 'అర్బనైజేషన్ అండ్ సస్టెనెబుల్ డెవలప్‌మెంట్ ఇన్ తెలంగాణ స్టేట్ – ఎ సోషియాలజికల్ స్టడీ' అంశంపై పూర్వ వైస్ చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేశ్ పర్యవేక్షణలో ఆయన చేసిన పరిశోధనకు కేయూ డాక్టరేట్ ప్రకటించింది. ఈ సందర్భంగా డాక్టర్ రమేశ్‌ను పలువురు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

ఎంఈవోకు బీఆర్ఎస్వీ నేతల వినతి

హుజూరాబాద్ రూరల్, జూన్ 15: పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శనివారం ఎంఈవోకు వినతి పత్రం అందజేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు విడపు అనురాగ్, నాయకులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ముంజాల రూప D/o. శంకర్ R/o. అంబేద్కర్ కాలనీ, రేకుర్తి, కరీంనగర్ గారు కరీంనగర్‌లోని రేకుర్తిలో సర్వేనెం.141, ప్లాటు నెం. 41, విస్తీర్ణం:200 చ.గ.లలో నిర్మితమైన రేకుల షెడ్ గల గృహము నెం.15-7-49/12/1/1 గల దానిని సుదగోని మాధవి W/o. కృష్ణకుమార్ R/o. గౌడ్స్ కాలనీ, రేకుర్తి, కరీంనగర్ గారి నుండి కొనుగోలు చేయుటకు లోను నిమిత్తం TATA CAPITAL HOUSING FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ సుదగోని మాధవి గారు ఇట్టి ఇంటి ప్లానును నవీన్ పటేల్ S/o. జాదవ్‌జి పటేల్ R/o. ప్రగతినగర్ కరీంనగర్ గారి నుండి రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 2487/2013 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ సేలబీడ్ నెం. 4186/1996 గల దస్తావేజు పోయినదని సుదగోని మాధవి గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటు పై గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో TATA CAPITAL HOUSING FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: **సానా చంద్రమోహన్**
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

REAL ESTATE

★హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999.
NT-16-All

CHANGE OF NAME

★By this deed I, VELAGANDULA JYOTHI W/O VELAGANDULA MURALI R/o H.No. 10-165, Dharmapuri Village & Mandal, Jagtial District, my Son VELAGANDULA HIMESH MADHAV (New Name) S/O VELAGANDULA MURALI, Age 12 Years Minor, lately Called VELAGANDULA MADHAV (Old Name) S/O VELAGANDULA MURALI, Solemnly declares:
NTK-319914

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నిధులున్నా పనుల్లో జాప్యమెందుకు?



32వ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

- అధికారులు, కాంట్రాక్టర్ల తీరుపై మేయర్ అసంతృప్తి
- అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశం
- 13వ డివిజన్‌లోని రాజీవ్ పార్క్ పనుల పరిశీలన
- 32వ డివిజన్‌లో రూ. 20 లక్షలతో అభివృద్ధి పనుల ప్రారంభం

కార్పొరేషన్, జూన్ 15: సరిపడా నిధులున్నా నగర అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో జాప్యం ఎందుకు జరుగుతున్నదని మేయర్ సునీల్‌రావు ప్రశ్నించారు. ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం 13వ డివిజన్‌లోని రాజీవ్ పార్క్‌లో సాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎక్కడి పనులు అక్కడే ఉండడంపై కాంట్రాక్టర్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పనులు సకాలంలో చేయనప్పుడు ఎందుకు టెండర్లలో పాల్గొంటారని నిలదీశారు. ఈ విషయంలో ఇంజినీరింగ్ అధికారులు కూడా సరిగా పర్యవేక్షణ చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే చేసిన పనులకు బిల్లులు చెల్లించినా కూడా మిగిలిన పనులను పెండింగ్‌లో పెట్టడం సరికాదంటూ మండిపడ్డారు. నెల రోజుల్లోగా రాజీవ్ పార్క్‌లో చేపట్టిన అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం 32వ డివిజన్‌లో రూ. 20 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ మరింత అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో రూ.200 కోట్లు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలన్నారు. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నాలుగున్నర సంవత్సరాలుగా తమ పాలకవర్గం కృషి చేస్తున్నదన్నారు. రూ.347 కోట్ల సీఎం హామీ నిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన స్మార్ట్‌సిటీ నిధులు, ఇతర అన్ని రకాల గ్రాంట్లతో అభివృద్ధి పనులు చేపట్టి నగర రూపురేఖలను సమూలంగా మార్చామన్నారు. కట్టరాంపూర్ ప్రాంతం తమ పాలకవర్గంలో అభివృద్ధి బాట పట్టిందన్నారు. పదేళ్ల కాలంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. అంబేద్కర్ స్టేడియం నుంచి గౌతమినగర్ బైపాస్ రోడ్డు వరకు స్మార్ట్ రోడ్డు నిర్మాణం చేయడంతో పాటు కట్టరాంపూర్ ప్రాంతంలో అంతర్గత రోడ్లను కూడా పూర్తి చేసి ప్రజలకు రహదారి సౌకర్యం మెరుగు పరిచామని గుర్తు చేశారు. కట్టరాంపూర్ గిద్దెపెరుమాండ్ల రోడ్డును కూడా స్మార్ట్ రోడ్డుగా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే కొంత మేర పనులు కూడా పూర్తయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో నగరపాలక సంస్థకు గ్రాంట్ల రూపంలో నిధులు నేరుగా అందించడంతో ఇంత అభివృద్ధి సాధ్యమైందన్నారు. అలాగే ప్రస్తుత ప్రభుత్వం కూడా నగరపాలక సంస్థకు ప్రత్యేక గ్రాంట్ల రూపంలో నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మర్రి భావనాసతీశ్, ఈఈ యాదగిరి, డీఈ ఓంప్రకాశ్, వెంకటేశ్వర్లు, ఏఈ చైతన్య పాల్గొన్నారు.

'మృతిపై రాజకీయాలు చేయడం సరికాదు'

హుజూరాబాద్, జూన్ 15: హుజూరాబాద్ పురపాలక సంఘ కార్యాలయం ఎదురుగా వ్యాపారం చేసుకుంటున్న ఓ వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందితే కొంత మంది రాజకీయాలు చేయడం సబబు కాదని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, పాలకవర్గ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ హాస్టల్ పక్కన ఆనుకొని ఉన్న పురపాలక సంఘ షాపింగ్ కాంప్లెక్స్ షెట్టర్‌కు మృతుడు ఆకుల విజయ్ కుమార్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంతో మున్సిపల్ పాలకవర్గంపై బురద చల్లే ప్రయత్నం చేయడం సరికాదని పేర్కొన్నారు. పురపాలక సంఘ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఆకుల విజయ్ కుమార్‌కు సంబంధించి ఎలాంటి షెట్టర్ లేదని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా కావాలనే ఆయన మృతిని రాజకీయం చేస్తున్నారని చైర్‌పర్సన్, పాలకవర్గం స్పష్టం చేసింది.

మెరిట్‌స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక

సైదాపూర్, జూన్ 15 : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు మండలంలోని ఎక్లాస్‌పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. మహ్మద్ సాదియా, మహ్మద్ సనా స్కాలర్‌షిప్‌కు ఎంపికకాగా, వారిని హెచ్ఎం కట్టా రవీంద్రాచారి అభినందించారు.

చొప్పదండి, జూన్15: మండలంలోని కాట్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి కడారి అభినివేష్ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మోహన్ తెలిపారు. విద్యార్థి కడారి అభినివేష్‌తో పాటు అతడి తండ్రి అజయ్‌ను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఓరుగంటి నర్మద, మాజీ ఉపసర్పంచ్ ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

రామడుగు(చొప్పదండి), జూన్ 15: రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ సాంబరెడ్డి తండ్రి రాజిరెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా, శనివారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే దేశరాజు పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ గ్రామాధ్యక్షుడు కత్తెరపాక కనకయ్య మృతి చెందగా, కరీంనగర్‌లోని ప్రభుత్వ దవాఖానలో మృతదేహాన్ని సందర్శించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

తిమ్మాపూర్ రూరల్, జూన్ 15: మన్నెంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సుధగోని మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, శనివారం ఆయన కుటుంబ సభ్యులను పార్టీ సీనియర్ నాయకుడు, మన్నెంపల్లి మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ పరామర్శించారు. బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించారు.

ఐసెట్ ఫలితాల్లో వివేకానంద విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్

కమాన్‌చౌరస్తా, జూన్ 15 : ఐసెట్ -2024 ఫలితాల్లో స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా, కళాశాలకు చెందిన బీబీఏ విద్యార్థిని ఆకుల సహజ 984, ఆకుల సిరి 1112, బీకాం విద్యార్థి వెన్నం సిద్ధార్థ 4896 ర్యాంకులు సాధించారన్నారు. అలాగే, రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ జాతీయ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ అగ్రికల్చర్ చదివిన కరీంనగర్‌కు చెందిన చింతల శ్రీ శరన్ 3613 ర్యాంకును సాధించినట్లు చెప్పారు. అలాగే, పదివేల లోపు 12 ర్యాంకులు, 15000 లోపు 22 ర్యాంకులు కళాశాల విద్యార్థులు సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. కళాశాలలో ఇచ్చిన వేసవి శిక్షణ ద్వారానే ఈ ర్యాంకులు సాధ్యమయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఆగం రావు, రామేశ్వరరావు, మోహన్ ప్రసాద్, ఎండీ అలీఖాన్, ఆర్ గోపీకృష్ణ, బీ రమేశ్, ఆర్ కిరణ్ కుమార్, అధ్యాపకులు అభినందించారు.

నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో

చిగురుమామిడి, జూన్ 15: మండలంలోని చిగురుమామిడి, బొమ్మనపల్లి, రేకొండ గ్రామాల్లో ఈజీఎస్ నర్సరీలను ఎంపీడీవో భాశం మధుసూదన్ శనివారం పరిశీలించారు. నర్సరీలోని మొక్కలు ఎండిపోకుండా ఉదయం, సాయంత్రం నీటిని అందించాలని సిబ్బందికి సూచించారు. రైతులకు అవసరమైన మొక్కలను అందుబాటులో ఉంచాలన్నారు. ఆయన వెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

వైశ్యులు సామాజిక సేవకులు

వీణవంక, జూన్ 15: వైశ్యులు సామాజిక సేవకులని, వాసవీ, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఎన్నో సేవాకార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ మాడ వెంకటసుబ్బారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో శనివారం వాసవీ, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా ఏడు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వాసవీ, వనిత క్లబ్‌ల అధ్యక్షులు రామిడి శ్రీధర్, అయిత స్వాతి, రీజియన్ చైర్‌పర్సన్ గంప సురేందర్, జోన్ చైర్‌పర్సన్ అయిత రమాదేవి, రీజియన్ సెక్రటరీ గందె ప్రవీణ్‌కుమార్, వనిత క్లబ్ సెక్రటరీ రామిడి విజయ, సభ్యులు కరుణాకర్, అయిత రమేశ్, కోటేశ్వర్, అల్లెంకి సాంబమూర్తి, విశ్వంభర్, పూర్ణచందర్, గిరిబాబు, శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

కిమ్స్ విద్యార్థికి ఎల్ఎల్ఎం ప్రవేశ పరీక్షలో 30వ ర్యాంకు

విద్యార్థినిని అభినందిస్తున్న రవీందర్‌రావు

కమాన్‌చౌరస్తా, జూన్ 15 : జిల్లా కేంద్రంలోని కిమ్స్ ఎల్ఎల్బీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని దిల్‌సాత్‌కు ఎల్ఎల్ఎం ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 30వ ర్యాంకు వచ్చినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ పేర్యాల రవీందర్ రావు, వైస్ చైర్మన్ సాకేత్ రామారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని కళాశాల ప్రాంగణంలో పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఇక్కడ అధ్యాపకులు వెంకటస్వామి, కొమురయ్య, కిషన్, కీర్తి, వంశీ, రవీంద్రాచారి తదితరులు ఉన్నారు.

డిప్యూటీ మేయర్ దంపతులకు శుభాకాంక్షల వెల్లువ

కార్పొరేషన్, జూన్ 15 : నగర డిప్యూటీ మేయర్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల స్వరూపారాణీహరిశంకర్ దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా శనివారం నాయకులు, కార్యకర్తల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. స్థానిక 37వ డివిజన్ మీ కోసం కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మెరుగు శ్రీనివాస్‌గౌడ్, చల్ల రాజు, చేతి చంద్రశేఖర్, ఆరె రవి, నాగుల కిరణ్, దుర్గం మురళి తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకులాల నిర్వీర్యానికి కుట్ర

కలెక్టరేట్, జూన్ 15 : మైనారిటీల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసిన తెలంగాణ మైనారిటీ గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతున్నదని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆరోపించారు. ఇందులో భాగంగా మైనారిటీ గురుకులాల్లో నాన్‌మైనార్టీలకు అక్రమంగా ప్రవేశాలు కల్పిస్తున్నారని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కలెక్టర్ జోక్యం చేసుకొని, మైనార్టీ గురుకులాలను ప్రక్షాళన చేసి, అవినీతి అక్రమాలను అరికట్టాలని కోరారు.

నానో డీఏపీపై క్షేత్రస్థాయి అవగాహన

శంకరపట్నం, జూన్ 15: కొత్తగట్టు గ్రామంలో శనివారం నానో డీఏపీపై రైతులకు వరి పొలంలో క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇఫ్కో కంపెనీ జిల్లా డీఎం బాలాజీ రైతులకు నానో డీఏపీ ప్రత్యేకతలను వివరించారు. రైతులు డీఏపీకి ప్రత్యామ్నాయ ఎరువుగా ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెట్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ అంతం రవీందర్‌రెడ్డి, విండో డైరెక్టర్లు బోడ సుధాకర్‌రెడ్డి, మాడ రాజిరెడ్డి, కాటం బుచ్చిరెడ్డి, ఆలయ చైర్మన్ మల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

'వాగేశ్వరి'లో వీడ్కోలు వేడుకలు

వాగేశ్వరి కళాశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

తిమ్మాపూర్, జూన్ 15: మండలంలోని రామకృష్ణకాలనీలో గల వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో 'అలోహ' పేరుతో.. సివిల్ విభాగం ఆధ్వర్యంలో 'అష్టాల విష్టా' పేరుతో నిర్వహించిన వీడ్కోలు సమావేశాలు అలరించాయి. విద్యార్థుల ఆటపాటలతో కళాశాల ప్రాంగణం మార్మోగింది. విద్యా సంస్థల సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించి, విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమాల్లో సంయుక్త కార్యదర్శి డాక్టర్ డీ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు వినోద్, ప్రకాశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, హెచ్ వోడీలు చంద్రమౌళి, రాజేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కిట్స్ కళాశాలలో..

హుజూరాబాద్ రూరల్, జూన్ 15 : సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం చివరి సంవత్సరం విద్యార్థులకు శనివారం జూనియర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ, కళాశాల విడిచి వెళ్తున్న విద్యార్థులు కొత్త పరిశ్రమలను స్థాపించి ఇతరులకు ఉద్యోగం కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్ శశికళ, మెకానికల్ ఇంజినీరింగ్, ఈసీఈ అధిపతులు డాక్టర్ ఎంవీ సతీశ్ కుమార్, డాక్టర్ యోగేశ్ పుండలిక్, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ మల్లయ్య, వీడ్కోలు సమావేశ అధ్యాపక సమన్వయకర్త గౌరీ పుండలిక్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నులి పురుగుల నిర్మూలనపై శిక్షణ

చొప్పదండి, జూన్15: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నులి పురుగు (నట్టలు) నిర్మూలనపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎంపీపీ చిలుక రవీందర్ హాజరై మాట్లాడారు. సంవత్సరం నుంచి తొమ్మిది సంవత్సరాల్లోపు ఉన్న పిల్లలందరికీ 20, 27వ తేదీల్లో నులి పురుగు నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్ర వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రావు, డాక్టర్ శైలేంద్ర, ఎస్‌హెచ్ వో ప్రసాద్, రవి నాయక్, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైత్రీ గ్రూప్ చైర్మన్ కేజేఆర్ ఔదార్యం

నరేశ్‌ను పరామర్శిస్తున్న మైత్రీ గ్రూప్ ఎండీ సుజన్‌రావు

కలెక్టరేట్, జూన్ 15 : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నగరంలోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కెమెరామెన్ వడ్నూరి నరేశ్‌కు మైత్రీ గ్రూప్ సంస్థల చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి అండగా నిలిచారు. చికిత్సకు రూ.4లక్షలకు పైగా ఖర్చు కావడంతో హాస్పిటల్ బిల్లు చెల్లించలేని స్థితిలో ఆయన కుటుంబం ఉండగా, చెల్లించేందుకు తానున్నానని ముందుకు వచ్చి చిరుద్యోగుల పట్ల తన ఔదార్యాన్ని మరోసారి చాటుకున్నారు. అయితే, అప్పటికే పలువురు దాతలు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రూ